మరో ప్రజా సంకల్పం

మంగళవారం, 24 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 9

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

ఓటు చోరీ బట్టబయలు

బాబు చీకటి గెలుపు గుట్టురట్టు చేసిన ద రిపోర్టర్స్ కలెక్టివ్

2024 ఎన్నికల్లో ఓటుచోరీపై కుప్పలుతెప్పలుగా వెలుగుచూస్తున్న ఆధారాలు

the reporters' collective

- ఓటర్ల గణాంకాల్లో అడుగడుగునా మాయాజాలం
- చిత్తూరు లోక్ సభ, అసెంబ్లీ పోలింగ్‌లో అక్రమాలు వెలుగులోకి..
- సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్ల సంఖ్య 56,067గా ఈసీఐ రికార్డుల్లో నమోదు
- లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సీట్లలో 6 గంటలకు క్యూలో ఓటర్లు కేవలం 24, 596 మందిగా నమోదు
- ఒకే బూత్.. ఒకే క్యూ.. ఒకే ఎన్నికలు.. అయినా 31 వేలకు పైగా తేడా ఎందుకు?
- ఓటు చోరీపై పరకాల ప్రభాకర్ తదితరుల విశ్లేషణలను మరింత బలపరుస్తున్న తాజా పరిశోధనలు
- ప్రజాభిప్రాయానికి, ప్రజాస్వామ్యానికి సమాధి కట్టిన బాబు అండ్ కో
- దాని కొనసాగింపే స్థానిక సంస్థల ఎన్నికల్లో అరాచకాలు
- ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా దౌర్జన్యకాండ కొనసాగిస్తామన్న బరితెగింపు



చంద్రబాబు ఓటు చోరీ పాపం పండేరోజులు దగ్గరకొస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి చంద్రబాబు అండ్ కో సమాధి కట్టి అడ్డదారిలో అందలం ఎక్కిన విషయాన్ని రూఢీ చేస్తూ.. ఓటు చోరీకి సంబంధించిన నిజాలు ఒక్కొక్కటీ బట్టబయలవుతున్నాయి. తాజాగా ద రిపోర్టర్స్ కలెక్టివ్ అనే సంస్థ జరిపిన పరిశోధనలోనూ విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి.

పోలింగ్ ముగిసిన తర్వాత మొదలైన బాబు శకుని మాయ

2024 మే 13వ తేదీ పోలింగ్ సమయం 5 గంటలకు ముగిస్తే.. ఆ తర్వాతే చంద్రబాబు అండ్ కో శకుని మాయా క్రీడ మొదలైంది. అర్ధరాత్రి దాటే వరకు సాగిన పోలింగ్‌లో ప్రపంచ రికార్డులను తలదన్నే కృత్రిమ రికార్డులను సృష్టించారు. ఏకంగా ప్రజాస్వామ్యాన్నే రిగ్గింగ్ చేసి అసాధారణ పోలింగ్ శాతాన్ని నమోదు చేయించారు. సాయంత్రం 5 గంటలకు 68.04 శాతంగా నమోదైన పోలింగ్ శాతం రాత్రి 11.45 గంటలకు 76.50 శాతానికి చేరితే.. నాలుగు రోజుల తర్వాత మే 17న 80.66 శాతం నమోదైనట్లు ప్రకటించారు. వాస్తవంగా ప్రజాస్వామ్యబద్ధంగా వైయస్ జగన్, వైయస్ఆర్‌సీపీ విజయం సాధించాల్సిన పరిస్థితులు ఉండగా.. ఈ ఫ్యాబ్రికేటెడ్ గణాంకాలతో ఏకంగా ఫలితాలను తారుమారు చేసి చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు. ఇది ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే చీకటి అధ్యాయం. ఇలాంటి ఓటు చోరీలు దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లోనూ జరిగినా వాటన్నింటినీ బయటికి రాకుండా తొక్కిపెడుతున్నారు.

మోసం చేసి.. ఫ్యాబ్రికేటెడ్ ఫలితాలు

తాజాగా ఏపీ పోల్ పర్సంటేజీలకు సంబంధించి 'ద రిపోర్టర్స్ కలెక్టివ్' పరిశోధన సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. చిత్తూరు లోక్‌సభ, అసెంబ్లీ పోలింగ్‌లో అక్రమాలను బట్టబయలు చేసింది. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్ల సంఖ్య 56,067 గా ఈసీఐ రికార్డుల్లో నమోదు కాగా.. లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సీట్లలో మాత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్లు కేవలం 24,596 మందిగా నమోదైంది. ఒకే బూత్.. ఒకే క్యూ.. ఏకకాల ఎన్నికలు.. అయినా లోక్‌సభకు, అసెంబ్లీకి ఓటర్ల సంఖ్యలో 31 వేలకు పైగా తేడా ఉంది. ఇది చిన్న పొరపాటో.. గ్రహపాటో కాదు... ఓటర్లను మోసం చేసి ప్రజాస్వామ్యానికి సమాధి కట్టి ఫ్యాబ్రికేటెడ్ ఫలితాలతో దొంగ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడమే.

- మిగతా 2-6 పేజీల్లో..



The Election Commission of India is the custodian of our votes. The Constitution charges it with holding free and fair elections and ensuring the sanctity of our electoral democracy.

When it turns blind, it should worry us all.

The Election Audit series shows that the ECI failed to watch over polling across the country in 2024.





రిపోర్టర్స్ కలెక్టివ్ నివేదికలో...

బాబు ఓటు చోరీ మోసాలు బట్టబయలు

చంద్రబాబు కూటమికి ప్రజల మద్దతు లేకపోయినా.. ఓట్ల చోరీ, అక్రమాలు, మోసాలతో అధికారంలోకి వచ్చిందనడానికి 2024 ఎన్నికల్లో పోలైన ఓట్లలో భారీ తేడాలే ప్రబల నిదర్శనం. పలు సామాజిక సంస్థలు..రాజకీయ విశ్లేషకుల రిపోర్టులను బలపరిచే మరో నివేదిక తాజాగా బయటపడింది. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పోలైన ఓట్లలో 31,471 ఓట్లు రికార్డుల నుంచి మాయమైన విషయం బహిర్గతమైంది. ఈ భారీ రిగ్గింగ్ బాగోతాన్ని జాతీయ స్థాయి జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' అనే సంస్థ సాక్ష్యాలతో సహా బహిర్గతం చేసింది. చంద్రబాబు కూటమి సిస్టమాటిక్ రిగ్గింగ్‌ను మరోసారి బయటపెట్టింది. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు గెలుపు పైనా అనేక అనుమానాలు రేకెత్తిస్తోంది.

చీకటి బాగోతాలు వెలుగులోకి తెచ్చిన రిపోర్టర్స్ కలెక్టివ్

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ఓటింగ్ సరళిపై రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ చేసిన పరిశోధనలో 2024 ఎన్నికల్లో చంద్రబాబు కూటమి చీకటి బాగోతాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వివరాలను ఆ సంస్థ 'ఎక్స్'లో వెల్లడించింది. స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలు, పార్లమెంటు స్థానాన్ని తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని, రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలకు ఇది బలం చేకూరుస్తోందని ఆ సంస్థ వ్యాఖ్యానించింది. ఈ నివేదిక జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. అనేక రాజకీయ పార్టీలతో పాటు మేధావులు, రాజకీయ విశ్లేషకులు ఈ మోసపూరిత ఎన్నికలను గట్టిగా నిలదీస్తున్నారు.

31,471 మంది ఓటర్ల లెక్క మాయం

ఏ ఎన్నికలైనా పోలింగ్ సమయంలో క్యూలో నిల్చున్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ సమయం ముగిసినా కూడా అప్పటి వరకు క్యూలో ఉన్న వారికి స్లిప్పులు ఇచ్చి, పోలింగ్ కొనసాగిస్తారు. ఇలా పోలింగ్ సమయం తర్వాత ఓటు వేసిన వారి వివరాలతో అధికారులు ప్రత్యేక రికార్డులు నిర్వహించాలి. పోలింగ్ జరిగిన 2024 మే 13వ తేదీ సాయంత్రం 6 గంటల తర్వాత చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో క్యూలలో 56,067 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం (ఈసీ) అంతర్గత రికార్డులు చెబుతున్నాయి. ఈవీఎంలలో లోపాలు, హింస కారణంగా పోలింగ్ రాత్రి 2 గంటలకు జరిగిందని ఈసీ ఆనాడు పేర్కొంది.

ఇదే పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కుప్పం, నగరి, చంద్రగిరి, జీడీ నెల్లూరు, చిత్తూరు, పలమనేరు, పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏపీలో లోక్‌సభకు, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరిగినందున ప్రతి ఓటరు లోక్‌సభ స్థానానికి, అసెంబ్లీ స్థానానికి ఓట్లు వేయాలి. అంటే పార్లమెంటు స్థానానికి ఎన్ని ఓట్లు పోలయ్యాయో, అసెంబ్లీ స్థానానికి కూడా అన్నే పోలవ్వాలి. కానీ, ఇక్కడ విచిత్రం ఏంటంటే.. ఏడు అసెంబ్లీ నియోజవర్గాల్లో సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత 24,596 మంది ఓట్లు వేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. అంటే మిగిలిన 31,471 మంది ఓటర్ల లెక్క ఏమైపోయిందన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నార్థకం. వీటిని రికార్డుల నుంచి తొలగించారన్న అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ ఎన్నికలు ఎంత మోసపూరితంగా జరిగాయో తేటతెల్లం చేస్తోంది.

బాబు సహా వారంతా ఎలా గెల్చినట్లు?

రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ చేసిన పరిశోధన ఏకంగా సీఎం చంద్రబాబు నాయుడుతో సహా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడుగురు టీడీపీ ఎమ్మెల్యేల గెలుపునే ప్రశ్నిస్తోంది. 2024 జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించారు. కుప్పంలో జరిగిన లెక్కింపు చంద్రబాబుకు ముచ్చెమటలు పట్టించింది. తొలి నాలుగు రౌండ్లలో వైఎస్సార్‌సీపీ కుప్పం అసెంబ్లీ అభ్యర్థి భరత్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు .. టీడీపీ అభ్యర్థులకు వంద ఓట్ల తేడానే ఉంది. ఆధిక్యం ఇలాగే ఉంటే చంద్రబాబుకు ఓటమి తప్పదని అందరూ భావించారు. కానీ ఆ తరువాత రౌండ్లలో టీడీపీకి అనూహ్యంగా ఓట్లు పెరిగిపోయాయి. దీంతో చంద్రబాబు విజయం సాధించారు. ఇలా ఓట్లు అనూహ్యరీతిలో పెరగడం పలు అనుమానాలకు తావిచ్చింది. మిగతా నియోజకవర్గాల్లోనూ ఓట్ల సరళి ఇలానే ఉంది. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గంలో వీరంతా విజయం సాధించడానికి లెక్కల్లోంచి మాయమైన ఓట్లే కారణమన్న వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో వినిపిస్తున్నాయి.

రిగ్గింగ్ అనడానికి ఇదే నిదర్శనం

ఈ సంచలనాత్మక దర్యాప్తు నివేదిక 2024 ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్ జరిగిందని సూచిస్తోంది. ఈ నివేదికలో మొదటి రెండు భాగాలు దర్యాప్తులో ఈసీఐ రికార్డుల నిర్వహణలో ఉన్న తీవ్రమైన లోపాలను, పొరపాట్లను బట్టబయలు చేశాయి.



మూడో కథనం రిగ్గింగ్ జరిగిందనే సంకేతాలు ఇస్తోంది. ఏపీలో ఒకేసారి జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ గణాంకాల మధ్య ఇంత భారీ వ్యత్యాసం అసాధారణం. ఏపీలో ఓటింగ్ మోసాలను పరకాల ప్రభాకర్ ఎప్పటి నుంచో అందరి దృష్టికి తీసుకువస్తూ ఉన్నారు. రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ ఇచ్చిన తాజా నివేదిక ఆయన వాదనను నిజమని నిరూపిస్తోంది.

– యోగేంద్ర యాదవ్, సామాజికవేత్త

భారీ తేడాను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు?

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటరీ స్థానంలో సాయంత్రం 6 గంటల సమయానికి 56,067 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నట్లు ఈసీఐ అంతర్గత రికార్డులు నిర్ధారిస్తున్నాయి. చిత్తూరు పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు 24,596 మందిని మాత్రమే లెక్కించారు. హింసాత్మక ఘటనలతో అట్టుడికిన ఈ ఎన్నికల్లో 31 వేలకు పైగా ఉన్న ఈ వ్యత్యాసాన్ని కమిషన్ ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? దీనిపై విచారణ ఎందుకు జరపలేదు?



– ప్రశాంత్ భూషణ్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది

అక్రమాల ఆధారాలు బయటపడుతున్నాయి

అక్రమాలు, మోసాలతో ఎన్డీఏ దక్కించుకున్న అక్రమ అధికారానికి సంబంధించిన ఆధారాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. త్వరలోనే కోర్టుల్లో, వీధుల్లో వీరి అక్రమ అధికారాన్ని బలంగా సవాలు చేసేంతటి బలమైన ఆధారాలుగా మారుతాయి. ధైర్యంగా ఈ అక్రమాలను వెలికి తీసిన జర్నలిస్టులకు అభినందనలు.



– నేహా బోరా, అధ్యక్షురాలు, ఏఐఎస్ఏ

కేంద్ర ఎన్నికల సంఘం ఎందుకు విచారణ జరపడంలేదు?

ఒకేసారి పార్లమెంటుకు, అసెంబ్లీకి ఎన్నికలు జరిగినప్పుడు 6 గంటల తర్వాత నమోదైన ఓట్ల సంఖ్యలో పార్లమెంటుకు, అసెంబ్లీకి తేడా ఉండటంపై ది రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ గట్టిగా నిలదీస్తోంది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఎందుకు విచారణ జరపడంలేదని ప్రశ్నించింది. ఇప్పటివరకు కేంద్ర ఎన్నికల సంఘం ఇలా అంతర్గత రికార్డులను పరిశీలించడానికి అనుమతించలేదని, తొలిసారిగా తాము ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొని ఈ ఆడిటింగ్ నిర్వహించినట్లు రిపోర్టర్స్ కలెక్టివ్ సంస్థ విడుదల చేసిన వీడియోలో పేర్కొంది. గతంలో జరిగిన ఆడిటింగ్‌లో దేశవ్యాప్తంగా 200కు పైగా పార్లమెంటు స్థానాలకు 6 గంటల తర్వాత నమోదైన పోలింగ్ వివరాలు లేకపోవడాన్ని ప్రస్తావించింది. తొలి ఆడిటింగ్‌లో రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 51 స్థానాల్లో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు ఉన్న వ్యత్యాసాన్ని ఎత్తి చూపించింది.



2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అసలేం జరిగింది? ప్రజలకు పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసిన వైయస్ జగన్ నేతృత్వంలోని వైయస్సార్‌సీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే ఎలా పరిమితమైంది? ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి వినిపిస్తున్న ఈ ప్రశ్నలకు.. ఇప్పుడు పోలింగ్ శాతాల్లో నమోదైన వ్యత్యాసాలు, అర్ధరాత్రి భారీగా ఓట్లు నమోదయ్యాయన్న విశ్లేషణలు, వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపుపై డిమాండ్లు, ఈవీఎంలపై వ్యక్తమవుతున్న సందేహాలు మరింత బలపరుస్తున్నాయి. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని దేశ వ్యాప్తంగా యువత ఉద్యమిస్తున్న నేపథ్యంలో ఏపీలో ఓటు చోరీ చర్చనీయాంశంగా మారింది. పలువురు మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు సైతం దీనిపై పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.

ఏపీలో VOTE CHOR ఓటు చోరీ నిజమే!

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మేధావులు, నాయకుల మాట ఇదే

- 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ సీపీ ఓటమిపై అన్నీ అనుమానాలే
- ప్రజలకు మేలు చేసిన జగన్ కు 11 సీట్లేంటని నాడే ఓటర్లు సందేహాలు
- గెలిచింది బాబు కాదు... జగనేనన్న సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం
- అర్ధరాత్రి ఓట్ల మాయాజాలంపై నిత్యం నిలదీస్తున్న పరకాల ప్రభాకర్
- ఏపీ ఎన్నికల్లో కుట్రపై వాస్తవాలు బయటపెడతానన్న ప్రకాష్ రాజ్
- పోలింగ్ శాతం 68.04 నుంచి 80.66కు ఎలా పెరిగింది: ప్రొ.నాగేశ్వర్
- ఫలితాలు, పోలైన ఓట్ల వ్యత్యాసాలపై 'ది వైర్' పరిశోధనాత్మక కథనం
- వీవీప్యాట్ స్లిప్పులను ఎందుకు లెక్కించరు?: ఉండవల్లి అరుణ్ కుమార్
- సుమారు 48 లక్షల ఓట్ల (12.5%) వ్యత్యాసం ఉందన్న వైయస్ జగన్
- ఈవీఎంలపై ప్రజల అనుమానాలు తీసిపారేయలేం: ఎస్.వై.ఖురేషీ
- వీవీప్యాట్ స్లిప్పులు, ఓటింగ్ శాతం, అదనంగా ఓట్లు, ఈవీఎంల చార్జింగ్, సీసీటీవీ ఫుటేజీ.. జవాబులేని ప్రశ్నలెన్నో!
- ఎస్ఐఆర్ పేరిట లక్షలాది ఓట్ల తొలగింపుపైనా సందేహాలెన్నో.. తీర్చే నాథుడేడీ?
- సీఈసీపై ఆరోపణలతో మొత్తం ఎన్నికల ప్రక్రియపైనే సందేహాలు
- ఈవీఎంల ట్యాంపర్ జరిగిందని, బ్యాలెట్ పద్ధతి పెట్టాలని సర్వత్రా డిమాండ్లు

ప్రముఖులందరి నోటా అదే మాట..

'నాడు గెలిచింది చంద్రబాబు కాదు.. జగనే' అంటూ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం చేసిన వ్యాఖ్యలు.. అర్ధరాత్రి పోలింగ్ లెక్కలపై రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ లేవనెత్తిన ప్రశ్నలు.. పోలింగ్ శాతం 68.04 నుంచి 80.66కు ఎలా పెరిగిందో ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలన్న ప్రొఫెసర్ నాగేశ్వర్ వాదన.. వీవీప్యాట్ స్లిప్పులను ఎందుకు లెక్కించరన్న ఉండవల్లి అరుణ్‌కుమార్ ప్రశ్న.. సుమారు 48 లక్షల ఓట్లు, అంటే 12.5 శాతం ఓట్ల విషయంలో వ్యత్యాసం ఉందన్న వైయస్ జగన్ ఆధారాలతో చేసిన ఆరోపణ.. ఏపీ ఎన్నికలపై తనకూ అనుమానాలున్నాయని, పరిశోధన చేస్తున్నానన్న ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యలు.. ఇలా ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్న అంశాలు 2024 ఎన్నికల ప్రక్రియపై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

చరిత్రలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేసినా..

ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటు చోరీ జరిగింది.. అందుకే వైయస్సార్ సీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయనే వాదన రోజు రోజుకూ బలం పుంజుకుంటోంది. 2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లను గెల్చుకుని అధికారంలోకి వచ్చి.. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ జరగనంత అభివృద్ధి, సంక్షేమం ఇచ్చిన వైయస్సార్ సీపీకి ఇలాంటి ఫలితాలు రావడం వెనుక ఉన్న కుట్రలు బద్దలయ్యే సమయం సమీపిస్తోంది. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మేధావులు, రాజకీయ నాయకులు సైతం ఏపీలో వాస్తవంగా వైయస్సార్ సీపీనే గెలిచిందని.. ఓటు చోరీతో ఫలితాలు తారుమారయ్యాయని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఈసీ పై తాజాగా వచ్చిన ఆరోపణలతో ఏకంగా ఎన్నికల ప్రక్రియపైనే సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏపీతో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఓట్ల చోరీపై ప్రజలు, మేధావులు గళం విప్పుతున్నారు. ప్రజలు తమ పవిత్రమైన ఓటు హక్కుతో ఎన్నుకోవాలనుకున్న పార్టీని, నేతలను కాకుండా.. ప్రజాబలం లేని పార్టీని.. అసమర్ధ నేతలను అడ్డదారిలో గద్దెనెక్కించడం రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. వివిధ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ఓటు చోరీపై నాయకులు, విశ్లేషకులు ఏమన్నారో ఒకసారి పరిశీలిద్దాం..

ఏపీలో ఓటు చోర నిజమే!



అర్ధరాత్రి ఓట్ల మతలబేమిటి?

ఎస్ఐఆర్ పేరిట ఓట్ల తొలగింపుపై ఆరోపణలు, సీఈసీపై తాజాగా వ్యక్తమవుతున్న అభ్యంతరాలు, ఈవీఎంలకు బదులు బ్యాలెట్ పద్ధతిని తీసుకురావాలన్న డిమాండ్లు ఎన్నికల వ్యవస్థ పారదర్శకతపై మరిన్ని ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. ఓటరు వేసిన ఓటే నమోదైందా? నమోదైన ఓటే లెక్కించారా? అర్ధరాత్రి పెరిగినట్లు చెబుతున్న పోలింగ్‌కు ఆధారాలేమిటి? వీవీప్యాట్ స్లిప్పులను పూర్తిగా లెక్కించారా? సీసీటీవీ ఫుటేజీలు బయటపెడతారా? ఇలా అనేక సందేహాలకు సమాధానం చెప్పే నాథుడే లేడని ప్రజలు చర్చించుకుంటున్నారు.

నాడు గెలిచింది చంద్రబాబు కాదు.. జగనే!



ఆంధ్రప్రదేశ్ లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంల వాడకానికి సంబంధించి అక్రమాలు జరిగినట్లు ప్రముఖ సామాజిక వేత్త పరకాల ప్రభాకర్ చేసిన సర్వే, విశ్లేషణ వాస్తవానికి దగ్గరగా ఉంది. ఇదంతా పరిశీలిస్తే నాడు గెలిచింది చంద్రబాబు కాదు.. వైయస్ జగన్ మోహన్ రెడ్డి అనేది ఒక అనాలసిస్. పరకాల సర్వే ప్రకారం 2024 ఎన్నికల్లో ఏపీలోని 1,400 పోలింగ్ బూత్ లలో నమోదైన ఓట్ల వివరాలు పరిశీలిస్తే కొన్నింట 500 ఓట్లు అదనంగా పడ్డాయని స్పష్టమైంది. 1,500 ఓట్ల సామర్థ్యం ఉన్న బూత్ లలో 2 వేల వరకు ఓట్లు లెక్కింపులో రావడం దారుణమైన పరిస్థితికి అద్దం పడుతోంది. సర్వేలో వెల్లడైన గణాంకాల ఆధారంగా విశ్లేషిస్తే గెలవాల్సిన అభ్యర్థులు ఓడిపోవడం, ఓడాల్సిన వారు గెలవడం జరుగుతోంది. ఈ అంశంపై డేటా సైంటిస్టులు నిపుణులు సమగ్ర పరిశీలన జరిపి ఇవన్నీ అవకతవకలేనని నిర్ధారించారు. దీనిపై విశ్లేషకులు ఎన్నికల కమిషన్ కు కూడా లేఖ రాశారు. పరకాల సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 79 పార్లమెంట్ స్థానాల్లో ఫలితాలు తారుమారయ్యాయి. తద్వారా కేంద్రంలో ప్రభుత్వాలే మారిపోయే పరిస్థితి ఏర్పడింది.

- తమ్మినేని వీరభద్రం, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు

ఏపీలో అర్ధరాత్రి ఓట్ల మాయాజాలం



2024 మే 13న సాయంత్రం 5 గంటలకు 68.04 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించగా, తుది లెక్కల్లో పోలింగ్ 81.79 శాతంగా నమోదైంది. రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజాము 2 గంటల మధ్య మూడున్నర గంటల్లో 3,500 పోలింగ్ కేంద్రాల్లో 17,19,482 ఓట్లు నమోదయ్యాయి. అంటే ఒక్కో బూత్‌లో సగటున 492 ఓట్లు, నిమిషానికి 3.6 ఓట్లు చొప్పున పోలైనట్లు. పగటి సమయంలో ఒక్కో బూత్‌లో సగటున గంటకు 60.7 ఓట్లు మాత్రమే పోలవగా, అర్ధరాత్రి సమయంలో గంటకు 200కు పైగా ఓట్లు ఎలా నమోదయ్యాయి? అంటే ఒక నిమిషానికి ముగ్గురు ఓటర్లు ఓటు వేశారా? ముమ్మాటికీ ఇది అసాధ్యం. ఒక్కో ఓటుకు సుమారు 20 సెకన్ల సమయం మాత్రమే పట్టింది, ఇది సాధ్యమేనా? ఇతర దేశాల్లో ఒక్క ఓటు వేయడానికి 76 నుంచి 123 సెకన్ల సమయం పడుతోంది. అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూలో నిలబడ్డారంటే, వారి వీడియోలు, సీసీటీవీ ఫుటేజీలు ఎందుకు బయటపెట్టడం లేదు. పోలింగ్ సిబ్బంది రికార్డు పుస్తకాల్లో క్యూలో ఉన్న ఓటర్ల వివరాలు నమోదు చేశారా? నమోదు చేస్తే వాటిని ఎన్నికల సంఘం వెల్లడించాలి. ఈవీఎంల ద్వారా నమోదయ్యే ఓట్లపై అనుమానాలు ఉన్నాయి. ఓటరు వేసిన ఓటు సరిగ్గా నమోదైందని, అదే లెక్కిస్తారని నిర్ధారించడమే ప్రజాస్వామ్య లక్ష్యం. జర్మనీ వంటి దేశాలు ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తున్నారు.

- డాక్టర్ పరకాల ప్రభాకర్, ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు

అత్యంత అనుమానించదగ్గ అంశం



మే 13న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ 3 గంటల్లో గంటకు ఒక్కో పోలింగ్ బూత్‌లో సగటున ఏడుగురు ఓటర్లు ఓటు వేశారా? ఇక అదే రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ 2.15 గంటల్లో సగటున ఒక్కో పోలింగ్ బూత్‌లో 491 మంది ఓటు వేశారా? నిమిషానికి ముగ్గురు ఓటు వేశారా? ఇది అత్యంత అనుమానించదగ్గ అంశం. అద్భుత విజయం వెనుక దుర్మార్గం ఇదేనేమో? ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కలగాలంటే పోలింగ్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి. పోలింగ్ ప్రక్రియపై సందేహాలను కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలి. కేంద్ర ఎన్నికల సంఘం అనుమానాలను నివృత్తి చేయకపోతే ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం సడలుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి హాని చేస్తుంది. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే కేంద్ర ఎన్నికల సంఘం తక్షణం స్పందించాలి. ఆంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల పోలింగ్ సరళిపై సందేహాలను నివృత్తి చేయాలి. కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తుందని.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అనుమానాలను నివృత్తి చేస్తుందని ఆశిస్తున్నా.

- కరణ్‌థాపర్, ప్రముఖ జర్నలిస్ట్

ఎన్నో అనుమానాలు.. ఈసీ బదులివ్వాల్సిందే..



2024 మే 13న సాయంత్రం 5 గంటల సమయంలో అప్పటి వరకూ ఓటింగ్ శాతం లెక్కలను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 68.04 శాతం పోలింగ్ జరిగినట్లు పేర్కొంది. అయితే అప్పటికే పోలింగ్ బూత్‌లలో ఉన్నవారు ఓట్లు వేస్తారు కనుక అది పెరిగే అవకాశం ఉందని తెలిపింది. తర్వాత 8 గంటలకు మరో ప్రెస్ నోట్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. అందులో ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ శాతం 68.12 శాతం అని ఉంది. ఇక అదే రోజు రాత్రి 11.45 గంటలకు 76.50 శాతంగా ఎన్నికల కమిషన్ పేర్కొంది. నాలుగు రోజుల తర్వాత మే 17న మరో ప్రెస్ నోట్‌ను విడుదల చేసింది. దానిలో 80.66 శాతం అని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి పోలింగ్ శాతం 81.86 అని పేర్కొంటూ ట్వీట్ చేశారు. చివరిగా ఎన్నికల కమిషన్ అన్నిరకాల సమాచారాన్ని క్రోడీకరించి ఏపీలో పోలింగ్ శాతం 81.79గా నిర్ధారించింది. సాయంత్రం ఐదు గంటల వరకూ పది గంటల పాటు పోలింగ్ జరిగింది. అంటే గంటకు 6.8 శాతం, తర్వాత మూడు గంటలు 0.08 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. అంత తక్కువ పోలింగ్ ఎందుకు జరిగిందనే దానికి ఎన్నికల కమిషన్ ఇంత వరకూ వివరణ ఇవ్వలేదు. ఎన్నికల రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల మధ్య 3,500 పోలింగ్ బూత్‌లలో 4.16 శాతం పోలింగ్ పెరిగింది. అంటే గంటకు 2 శాతం కంటే ఎక్కువ జరిగింది. అంత భారీ స్థాయిలో అ సమయంలో ఓటింగ్ ఎలా జరిగిందనేది పెద్ద ప్రశ్న. కేవలం 2.15 గంటలలో 17,19,482 మంది ఓట్లు వేసేశారు. అంటే ఒక్కో పోలింగ్ బూత్‌లలో 491 మంది ఓట్లు వేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ఓటింగ్‌లో ఏపీలో ఉన్న 46,389 బూత్‌లతో గంటకు దాదాపు 60 ఓట్లు పడ్డాయి. అంటే నిమిషానికి ఒక ఓటు చొప్పున పడ్డాయి. కానీ అర్ధరాత్రి ఒక్కో బూత్‌లో 491 మంది.. అంటే నిమిషానికి ముగ్గురు కంటే ఎక్కువ మంది ఓట్లు వేశారు. ఇది సాధ్యమయ్యే పనేనా? 3,500 పోలింగ్ బూత్‌లలో అప్పటికే 17 గంటల పాటు పోలింగ్ జరిగితే సగటున గంటకు 24 మందే ఓట్లు వేశారు. అదే అర్ధరాత్రి 11.45 నుంచి 2 గంటల మధ్య గంటకు 200 మంది కంటే ఎక్కువ ఓట్లు వేశారు. ఈ నెంబర్ల మధ్య అనుమానాలకు ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలి. అర్ధరాత్రి బారులు తీరి ఉన్న ఓటర్ల వీడియోలు బయటపెట్టాలి".

- ప్రొఫెసర్ నాగేశ్వర్, రాజకీయ విశ్లేషకులు



12.5% ఓట్ల వ్యత్యాసం ఉంది

2024 ఏపీ ఎన్నికల్లో దేశంలోనే అతిపెద్ద ఎలక్టోరల్ అనామలీ (electoral anomaly) జరిగింది. సుమారు 48 లక్షల ఓట్లు, అంటే 12.5% ఓట్ల విషయంలో వ్యత్యాసం ఉంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేసేందుకు ఈవీఎంల స్థానంలో పేపర్ బ్యాలెట్లను తిరిగి ప్రవేశపెట్టాలి. ప్రజాస్వామ్యం నిస్సందేహంగా అమలవుతున్నట్లు ప్రజలకు కనిపించాలి.

- వైయస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి

వీవీప్యాట్ స్లిప్పులను ఎందుకు లెక్కించరు?



ఓట్ల లెక్కింపుపై అనుమానాలు వ్యక్తమవుతుంటే వీవీ ప్యాట్ స్లిప్పులను ఎందుకు లెక్కించడం లేదు? అర్ధరాత్రి భారీగా పోలింగ్ జరిగిందని చెబుతున్నప్పుడు దానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలు ఎందుకు చూపించడం లేదు. ఈవీఎంలలో అవకతవకలకు అవకాశం ఉందన్న అంశాన్ని గతంలో చంద్రబాబే ప్రస్తావించారు. ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నందున ఈ అంశంపై విచారణ జరిపించి వాస్తవాలను వెల్లడించాలి. సర్ పేరుతో చాలా మంది ఓట్లు తీసేస్తున్నారు. ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో స్టాలిన్, మమతా బెనర్జీ ఓటమి చెందిన నియోజకవర్గాల్లో అదే జరిగింది. ఏపీలోనూ అదే పరిస్థితి వస్తుంది.

- ఉండవల్లి అరుణ్ కుమార్, మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకులు

ప్రజల అనుమానాలు తీసిపారేయలేం



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) పనితీరుపై ప్రజలు, రాజకీయ పార్టీల్లో తలెత్తుతున్న అనుమానాలను ఏమాత్రం తీసిపారేయలేం. ఈ అనుమానాలను నివృత్తి చేయాల్సిన ప్రాథమిక బాధ్యత ఈసీపై ఉంది. పోలైన వీవీప్యాట్ స్లిప్పులను కచ్చితంగా పంద శాతం లెక్కించాలి. దీనిపై ఈసీ చెబుతున్న సాకులు సరికాదు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ కోసం ఏర్పాటు చేసే ఎంపిక కమిటీ (కొలీజియం)లో ప్రధాని, కేంద్ర మంత్రి, ప్రతిపక్ష నేత ఉంటే అది 2:1 నిష్పత్తిలో అధికార పార్టీకి అనుకూలంగా మారిపోతుంది. అందువల్ల సీజేఐ కచ్చితంగా ఉండి తీరాలి. జమిలి ఎన్నికల విధానం ఆచరణలో ఎండమావి లాంటిదే.

- ఎస్.వై.ఖురేషీ, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్

ఏపీలో ఓటు చోర్ నిజమే!

ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై చాలా అనుమానాలున్నాయ్



ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై నాకు చాలా అనుమానాలు ఉన్నాయి.. రీసెర్చ్ చేస్తున్నా.. త్వరలో అన్ని విషయాలు వెల్లడిస్తా. బీజేపీ తో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాత్రమే బీజేపీ, ఎన్నికల కమిషన్ కు మద్దతిస్తున్నారు. ఏపీలో చంద్రబాబు, పవన్ కళ్యా ణ్ లు ప్రజల వైపు ఉంటారో.. ఎన్నికల కమిషన్ వైపు ఉంటారో తేల్చుకోవాలి. అం తేకాకుండా సర్ పేరుతో రాజకీయ కుట్రకు తెరలేపారు. బెంగాల్లో లో ప్రభుత్వ మార్పునకు 'సర్' కారణం. ప్రత్యర్థి పార్టీలను 'సర్'తో ఓడిస్తున్నారు. 2025 ఫిబ్రవరిలో వార్షిక ఓటర్ల జాబితాను ప్రకటించిన 6 నెలల్లోనే సర్2026ను చేపట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది?. ఈఆర్వో నెట్ సాఫ్ట్వేర్ ను ఈసీ తెచ్చి ఓటర్ల జాబితాలో అర్హు లైన ఓటర్లను చేర్చడానికి క్షేత్రస్థాయిలోని ఎలక్టో రల్ రిజిస్ట్రేషన్ అధికారులు(ఈఆర్వో)లకు ఉండాల్సిన అధికారాలను తన గుప్పిట్లో పెట్టుకుంది. ఈ ఆర్వోలు ఎన్నిసార్లు కోరినా అర్హు లైన ఓటర్లను జాబితాలో ఈసీ చేర్చడం లేదు. పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించాక ఇప్పుడు ఈఆర్వోనెట్ ను సమీక్షిస్తామని ఈసీ చెప్పడంలో అర్థం లేదు. ఇంత జరుగుతున్నా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అఖిలేశ్ యాదవ్ వం టి నేతలు ఏం చేస్తున్నారు. సర్ ను తక్ష ణమే రద్దు చేసి, తొలగించిన 13 కోట్ల మంది ఓటర్లను తిరిగి చేర్చాలి.

- ప్రకాష్ రాజ్, ప్రముఖ సినీ నటుడు, సామాజిక ఉద్యమకారుడు



ఏఐతో ఈవీఎంలు హ్యాచ్ చేయొచ్చు

మనుషులు లేదా కృత్రిమ మేధ ద్వారా ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం ఉంది, ఆ ప్రమాదం చిన్నదైనా పరిణామాలు పెద్దవిగా ఉండొచ్చు. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగాన్ని నిలిపివేయాలి. ఎలక్ట్రానిక్ పరికరాన్నైనా హ్యాక్ చేయవచ్చు.

- ఎలాన్ మస్క్, ప్రపంచ కుబేరుడు

ఏపీ తరహాలోనే ఒడిశాలోనూ సందేహాలు



2024లో జరిగిన సాధారణ ఎన్నికల తీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలే ఒడిశాలో కూడా పలు అనుమానాలను రేకితిస్తోంది. మొదట ప్రాథమికంగా ప్రకటించిన పోలింగ్ శాతానికి తుది పోలింగ్ శాతం మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. తొలుత 62.02 శాతం పోలింగ్ నమోదయ్యిందని ప్రకటించగా ఆ తర్వాత ఏకంగా 12.48 శాతం పెంచేశారు. అంటే 42 లక్షల అదనపు ఓట్లు నమోదయ్యాయి. ఓటర్ల జాబితా, ఈవీఎం, అర్ధరాత్రి ఓట్లపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టంగా సమాధానం చెప్పాలి.

– రాజేష్ మహాపాత్ర, సీనియర్ జర్నలిస్ట్

100 రోజుల తర్వాత ఫామ్–20 ఎందుకు?



2024 ఏపీ ఎన్నికల అనంతరం పోలింగ్ వివరాల వెల్లడిలో జాప్యంపై ప్రముఖ ఎన్నికల సర్వే విశ్లేషకుడు ఆరా మస్తాన్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. పోలింగ్ ముగిసిన 48 గంటల్లోనే ఫామ్-20ను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచాల్సి ఉండగా, ఏపీ విషయంలో 100 రోజులకు పైగా ఎందుకు పట్టిందని నిలదీశారు. కొన్ని పోలింగ్ బూత్లలో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు నమోదైన ఓట్ల మధ్య కనిపిస్తున్న భారీ వ్యత్యాసాలను కూడా ప్రస్తావిస్తూ.. వీటిపై ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. **- ఆరా మస్తాన్**

సీఈసీ రాజీనామా కోసం దేశవ్యాప్తంగా ఉద్యమం

ఇద్దరు ఎన్నికల కమిషనర్లు లిఖితపూర్వకంగా అభ్యంత రం తెలిపినా, ఓటర్ల జాబితాలకు సంబంధించిన కీలక ని ర్ణయాలు తీసుకున్నట్లు ఇండియన్ ఎక్స్ప్రెస్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం సంచలనం సృష్టించింది. దీంతో ఇప్పటివరకు ఓటు చోరీ, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలపై అనుమానాలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల న్న డిమాండ్తో దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, యువజన సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణఎస్ఐఆర్లో అర్హుల పేర్లు తొలగిస్తు న్నారంటూ నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సీఈసీ రాజీనామాతోపాటు ఎస్ఐఆర్ను నిలిపివేయాలని, తొలగించిన అర్హుల పేర్లను పునరుద్ధరించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు. అక్టోబర్ 2న ముంబయిలో ప్రారం భమైన సీజేపీ నిరసనలు ఇతర ప్రాంతాలకు విస్తరించేలా కార్యాచరణ ప్రకటించారు. అక్టోబర్ 4న ఢిల్లీ, ముంబయిలో వేలాది మంది యువత, ప్రతిపక్ష మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి సీఈసీ వైదొలగాలని నినదించారు. ముంబయిలో ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే సంయుక్తంగా నిర్వహించిన నిరసన ప్రదర్శనలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని కొనసాగిస్తూ అక్టోబర్ 10న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద మరో నిరసన నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది.

వైయస్సార్ సీపీ పోరాటం

ఈవీఎంల మాయాజాలంపై వైయస్సార్ సీపీ పోరాటం చేస్తూనే ఉంది. ఏపీలో 2024 ఎన్నికల పోలింగ్ గణాంకాలు, ఈవీఎంల పనితీరుపై సందేహాలను వివరిస్తూ 2025 జులై 3న వైయస్సార్సీపీ ప్రతినిధులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించింది. పోలింగ్ రోజున తొలుత ప్రకటించిన ఓటింగ్ శాతానికి, తుది శాతానికి మధ్య 12.54 శాతం తేడా ఉందని వైయస్సార్సీపీ బృందం ఈసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ వ్యత్యాసం ప్రకారం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 28 వేల ఓట్లు, లోక్సభ నియోజకవర్గంలో 1.96 లక్షల ఓట్లు పెరిగాయని ఆ బృందం పేర్కొంది. ఇలా పెరిగిన ఓట్లు 87 అసెంబ్లీ స్థానాల్లో గెలుపోటములను ప్రభావితం చేశాయని వైయస్సార్సీపీ నేతలు వాదించారు. పోలైన ఓట్లకు సంబంధించిన ఫారం-17సీ, లెక్కించిన ఓట్లకు సంబంధించిన ఫారం-20 వివరాల మధ్య తేడాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. హిందూపురంలోని 157, 28 పోలింగ్ బూత్లలో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు నమోదైన ఓట్లలో అసాధారణ వ్యత్యాసాలు ఉన్నాయని ఈసీకి వివరించారు. రాయచోటి నియోజకవర్గంలో ఓట్ల సంఖ్య పెరుగుదలను ప్రస్తావిస్తూ, సంబంధిత రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈవీఎంలలో నమోదైన ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో సరిపోల్చి, సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేసేందుకు బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని వైయస్సార్సీపీ ప్రతినిధులు కోరారు.

ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని అధికారుల ఒత్తిడి

- పోలింగ్ ముగిసిన 21 రోజుల తర్వాత కూడా కొన్ని ఈవీఎంల బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై వైయస్సార్సీపీ నాయకులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స అప్పలనరసయ్య సందేహాలు వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఉపయోగించిన బ్యాటరీలను పరిశీలించాలని, వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలని, పోలింగ్ కేంద్రాల సీసీటీవీ దృశ్యాలను అందించాలని వారు కోరారు.
- ఫిర్యాదుదారులు కోరిన పరిశీలనకు బదులుగా కొత్త బ్యాటరీలతో మాక్ పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.
- కొత్త బ్యాటరీతో సుమారు 1,400 ఓట్ల మాక్ పోలింగ్ నిర్వహించాక బ్యాటరీ స్థాయి 80 శాతానికి తగ్గిందని, అసలు ఎన్నికల సమయంలో 99 శాతం చూపడానికి కారణం వివరించాలని వైయస్సార్ సీపీ నేతలు కోరారు.
- పరిశీలనకు తీసుకొచ్చిన ఈవీఎంలలో ఎన్నికల డేటాను తొలగించామని, వీవీప్యాట్ స్లిప్పులను కాల్చివేశామని అధికారులు చెప్పడంతో నాయకులు షాక్ అయ్యారు.
- ఇప్పటికే ఫిర్యాదులు చేసి, పరిశీలన ఫీజు కూడా చెల్లించినప్పుడు సంబంధిత డేటా, స్లిప్పులను ఎందుకు భద్రపరచలేదని వైయస్సార్ సీపీ అభ్యర్థులు ప్రశ్నించారు.
- బ్యాటరీ స్థాయిపై తమ సందేహాలకు సమాధానం ఇవ్వకుండా మాక్ పోలింగ్కే పరిమితం కావడాన్ని బెల్లాన చంద్రశేఖర్ అంగీకరించకపోవడంతో పరిశీలన నిలిచిపోయింది.
- తాము లేవనెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఈవీఎంల పనితీరుపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని వైయస్సార్సీపీ అభ్యర్థులు డిమాండ్ చేశారు.
- ఈవీఎంల పనితీరుపై ఇచ్చిన ఫిర్యాదులను వెనక్కి తీసుకోవాలని వైయస్సార్సీపీ అభ్యర్థులపై అధికారులు ఒత్తిడి తెచ్చారు.
- ఫిర్యాదులను ఉపసంహరించుకుంటే పరిశీలన కోసం చెల్లించిన ఫీజును తిరిగి ఇస్తామని అధికారులు చెప్పినట్లు అప్పట్లో బెల్లాన చంద్రశేఖర్ తదితరులు వెల్లడించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ తక్షణ అవశ్యం

ఎన్నికల్లో గెలుపోటములు సహజం.. కానీ ఓటరు తీర్పుపైనే అనుమానాలు తలెత్తితే అది ప్రజాస్వామ్యానికే ప్రమాదం. అర్ధరాత్రి పోలింగ్ లెక్కలు, ఓట్ల వ్యత్యాసాలు, వీవీప్యాట్, ఈవీఎంలు, ఓటర్ల జాబితాలపై ఇన్ని ప్రశ్నలు వినిపిస్తున్నప్పుడు వాటిని కొట్టిపారేయడం కాదు.. ఆధారాలతో నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. ఎందుకంటే ఓడిపోవాల్సింది ఒక పార్టీ కావచ్చు.. కానీ ప్రజల ఓటుపై నమ్మకం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం మాత్రం ఓడిపోకూడదు!

ఏపీలో ఓటు చోర్ నిజమే!

VOTE CHOR

నాడు గెలిచింది బాబు కాదు.. జగనే

ఏపీలో 2024 ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై వాస్తవాలకు దగ్గరగా 'పరకాల' సర్వే

- ఈ సర్వే ప్రకారం గెలవాల్సిన అభ్యర్థులు ఓడిపోయి, ఓడాల్సిన వారు గెలిచారు.. ఓట్ల లెక్కింపులో తేడాల్లేవని.. ఇవన్నీ అవకతవకలేనని నివేదికలు నిర్ధారించారు
- లోక్‌సభ ఎన్నికల్లోనూ 79 స్థానాల్లో ఫలితాలు తారుమారయ్యాయి
- ఈవీఎంలలో అక్రమాలతో ప్రజాస్వామ్యానికి ముప్పు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ అక్రమాలపై దేశవ్యాప్త చర్చతో పాటు చర్యలు అత్యవసరం

ఏపీలో మూడు సెకన్లకో ఓటు ఎలా సాధ్యమైంది?

దేశంలో 16 కోట్ల ఓట్లు తొలగించే కుట్ర

'సర్'తో 30 % ఓట్లు తగ్గిపోయే ప్రమాదం

రాజకీయ, ఆర్థిక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్

బ్యాలెట్ ఓటింగే ఉత్తమం: రైతు ఉద్యమ నేత వడ్డే

ఆ ఓట్లు ఎలా పడ్డాయో చెప్పండి

ఇవిగో సాక్ష్యాలు!

ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై చాలా అనుమానాలున్నాయ్

బ్యాలెట్టే బెటర్

అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు

దేశంలోనూ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

ఈవీఎంలను పక్కన పెట్టాలి

అప్పుడే ప్రజాస్వామ్యం

నిస్సందేహంగా మనగలదు

'ఎక్స్'లో వైఎస్సార్‌సీపీ

నేత వైఎస్ జగన్ పోస్ట్

ఏపీలో ఎన్నికల 'మిస్టరీ'పై ఈసీ సమాధానం చెప్పాలి

సామాజిక మాధ్యమంలో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

'ద వైర్'లో పరకాల వ్యాసం చేసిన అనుమానాలు బిలువైనవి

కూటమికి 164 సీట్లు ఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకమే

ఇదెలా సాధ్యం..?

ఈసీ తీరు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

ఈవీఎం సాఫ్ట్‌వేర్, ఇష్టానుసారం ఓటింగ్ శాతం పెంపుతో ఓట్ల మళ్లింపు

ప్రభుత్వ కీలుబొమ్మగా అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన

ఈవీఎంలపై ఫిర్యాదులు వెనక్కి తీసుకోండి

ఆ 20 లక్షల ఈవీఎంలు ఏమయ్యాయి!?

- వేసిన ఓటు ఎక్కడికి పోతోందోనని ప్రజల్లో అనుమానం
- ఈవీఎంలను పక్కన పెట్టాలి
- వ్యవస్థలకే వ్యక్తులు వంద శాతం విధేయులుగా ఉండరు
- అందువల్ల ఈవీఎంలలో ఉన్నదున్నట్టు వాటి గోల్‌మాల్‌పై అనుమానాలు నివృత్తి చేయాలి
- ఈసీ వ్యవస్థ ప్రతిష్ఠ దిగజారిపోయింది
- ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు పోవాలంటే బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు పోవాలంటే బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు పోవాలంటే బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు పోవాలంటే బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి

ఇవిగో సాక్ష్యాలు..!

ఈవీఎంల మోసాలపై తాజా ఆధారాలు అందించిన వైఎస్సార్‌సీపీ నేతల బృందం

ఈవీఎంల గుట్టు ఎప్పుడెవరు?

ఒక్కొక్కటిగా ఓటింగ్ యంత్రాల అక్రమాలు వెలుగులోకి..

ఏపీ 2024 ఎన్నికల తీర్పు అత్యంత సందేహాస్పదం

టీడీపీ కూటమి అద్భుత విజయం వెనుక దుశ్చర్య ఉందా?

ప్రజలెన్నుకున్నవి కావు..

పాలకులెంచుకున్న ప్రభుత్వాలివి

ఎన్నికల ప్రక్రియ అపహాస్యం

- ఏపీలో ఈసీ లెక్కల ప్రకారమే 132 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు
- మే 13 రాత్రి 2.15 గంటల్లో 17,19,482 ఓట్లు పోలయ్యాయి
- ఇదెలా సాధ్యమో పాలకులుగానీ, ఈసీగానీ చెప్పడంలేదు
- పారదర్శకంగా ఎన్నికలు జరిగాయని ఎన్నికల సంఘం చెప్పడమే ఎన్ఐఆర్
- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై చాలా అనుమానాలున్నాయ్

అత్యంత సందేహాస్పదం

ఏపీ 2024 ఎన్నికల తీర్పు

అవకతవకలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు పెరిగాయి

ఈసీ తీరు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

ఆ 20 లక్షల ఈవీఎంలు ఏమయ్యాయి!?

వేసిన ఓటు ఎక్కడికీ పోతోందోనని ప్రజల్లో అనుమానం: ఉండవల్లి అరుణ్‌కుమార్

ఈవీఎంలపై ఫిర్యాదులు వెనక్కి తీసుకోండి

హ్యాక్ చ

ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై చాలా అనుమానాలున్నాయ్

ప్రజలెన్నుకున్నవి కావు..

పాలకులెంచుకున్న ప్రభుత్వాలివి

ఏపీ 2024 ఎన్నికల తీర్పు అత్యంత సందేహాస్పదం

ఏపీలో ఎన్నికలపై ఈసీ సమాధానం చెప్పాలి

ఆ 20 లక్షల ఈవీఎంలు ఏమయ్యాయి!?

ఈవీఎంలపై ఫిర్యాదులు వెనక్కి తీసుకోండి

ఈవీఎంల గుట్టు ఎప్పుడెవరు?

ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై చాలా అనుమానాలున్నాయ్

ఏపీలో మూడు సెకన్లకో ఓటు ఎలా సాధ్యమైంది?

అవకతవకలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు పెరిగాయి

ఈసీ తీరు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

ఆ 20 లక్షల ఈవీఎంలు ఏమయ్యాయి!?

ఈవీఎంలపై ఫిర్యాదులు వెనక్కి తీసుకోండి

ఈవీఎంల గుట్టు ఎప్పుడెవరు?

ప్రజలెన్నుకున్నవి కావు..

పాలకులెంచుకున్న ప్రభుత్వాలివి

ఏపీ 2024 ఎన్నికల తీర్పు అత్యంత సందేహాస్పదం

ఇవిగో సాక్ష్యాలు..!

డేటా మటాష్.. స్లిప్‌లు 'బర్'

తెలుగు ప్రజలకు వైయస్ జగన్ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు

- దీపారాధనలతో శివకేశవులను భక్తిశ్రద్ధలతో పూజించే పవిత్ర పర్వదినం సందర్భంగా ఆకాంక్షలు

తాడేపల్లి: తెలుగు ప్రజలందరికీ వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్తీక పౌర్ణమి సంద ర్భంగా ఉపవాస దీక్షలు, దీపారాధనలతో శివకేశవులను భక్తిశ్రద్ధలతో పూజించే ఈ పవిత్ర దినాన ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని, తెలుగు ప్రజలందరూ అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వైయస్ జగన్ నివాళి

- ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహావీరుడి త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం

తాడేపల్లి: స్వాతంత్ర్య పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఘన నివాళులర్పించారు. బ్రిటీష్ పాలకుల నిరంకుశత్వాన్ని ఎదిరించి ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వైయస్ జగన్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని తెలిపారు. మహనీయుడి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు వైయస్ జగన్ పేర్కొన్నారు.



సిక్కు సోదరులకు వైయస్ జగన్ శుభాకాంక్షలు

- ప్రేమ, శాంతి, సమానత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గురునానక్

తాడేపల్లి: గురునానక్ జయంతి సందర్భంగా సిక్కు సోదర, సోదరీమణులకు వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మానవులంతా ఒక్కటేనని బోధిస్తూ ప్రేమ, శాంతి, సమానత్వం వంటి గొప్ప మాన వీయ విలువలను కులమతాలకు అతీతంగా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గురునానక్ అని పేర్కొన్నారు. గురునానక్ జయంతి సందర్భంగా సిక్కు సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వైయస్ జగన్ ట్వీట్ చేశారు.



దౌర్జన్యకాండ సృష్టిస్తున్న టీడీపీ నాయకులను అడ్డుకోండి

- పుట్లూరు మండలం నాది.. అభివృద్ధి అంటే శైలజానాథ్

అనంతపురం: వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలను కలవడానికి వెళ్లిన సింగనమల నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. మండలంలో టీడీపీ నాయకులు దౌర్జన్యకాండ సృష్టిస్తుంటే వారిని అడ్డుకోవాల్సిన పోలీసులు, తమ పర్యటనను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తాను అభివృద్ధి పనులు చేపట్టిన సమయంలోనూ కొందరు అడ్డంకులు సృష్టించారని, అయినప్పటికీ అభివృద్ధి చేసి చూపించానని శైలజానాథ్ గుర్తు చేశారు. తనను చూసి టీడీపీ నాయకులు ఎందుకు భయప డుతున్నారని ప్రశ్నిస్తూ, ఓటమి భయం



తోనే పోలీసులను అడ్డుపెట్టుకుని వైయస్ఆర్సీపీ నాయకుల పర్యటనలను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఎల్లకాలం అధికారంలో ఉండదని, రానున్న రోజుల్లో వైయస్ఆర్సీపీ అధికారంలోకి వస్తుందని, వైఎస్ జగన్మోహన్రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని శైలజానాథ్ ధీమా వ్యక్తం చేశారు. తనను భయపెట్టాలని చూస్తే అడ్డుకునే వారికే నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

బనగానపల్లిలో రెచ్చిపోయిన పచ్చమూకలు

- కుటుంబ సభ్యులను దూషించడంపై ప్రశ్నించినందుకు దాడి

నంద్యాల జిల్లా: బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలం పెరుసోముల గ్రామంలో టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. గ్రామ 8వ వార్డు సభ్యురాలు, వైయస్ఆర్సీపీ సానుభూతిపరురాలు భాగ్యలక్ష్మి ఆలయానికి వెళ్తుండగా టీడీపీ నాయకుడు, మండల జడ్పీటీసీ బెలుం పరలక్ష్మి భర్త బెలుం సురేంద్రనాథ్రెడ్డి అసభ్యంగా దూషించినట్లు వైయస్ఆర్సీపీ వర్గాలు తెలిపాయి. తన మరదలు, కుటుంబ సభ్యులను ఎందుకు దూషించారంటూ ప్రశ్నించిన గొల్ల కడియం కంబగిరిపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. దాడిలో గాయపడిన కంబగిరిని బంధువులు కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



అనంతరం కంబగిరి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులపైనా టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని వైయస్ఆర్సీపీ నేతలు తెలిపారు. ఈ ఘటనను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన కంబగిరిని పరామర్శించి, బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైయస్ఆర్సీపీ నాయకులు చిన్నబాబు, సిద్ధంరెడ్డి రామ్మోహన్రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

వైయస్ఆర్సీపీ మద్దతు అభ్యర్థుల ప్రచారం

- అనంతపురం రూరల్లో సునీత, ముంతాజ్ బేగంకు మద్దతుగా ప్రచారం

అనంతపురం: రూరల్ పరిధిలో వైయస్ఆర్సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూడేటి సునీత, 9వ వార్డు అభ్యర్థి ముంతాజ్ బేగం తరపున కట్టుబడి తానీషా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి సునీత ఎన్నికల గుర్తు వంకాయ, 9వ వార్డు అభ్యర్థి ముంతాజ్ బేగం ఎన్నికల గుర్తు స్టూల్కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతపురం అర్బన్ పరిధిలోని రుద్రంపేట పంచాయతీ వికలాంగుల కాలనీలో వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం లభించిందని ప్రజలకు వివరించారు. రుద్రంపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీనారాయణ ఎన్నికల గుర్తు ఉంగరానికి ఓటు వేసి గెలిపించాలని, వైయస్ఆర్సీపీ తరపున పోటీ చేస్తున్న వార్డు సభ్యుల అభ్యర్థులను కూడా గెలిపించాలని అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు.



Social Buzz









వేల ఏళ్ల స్వయంభూ ఆంజనేయ ఆలయాన్ని కూల్చడం దారుణం

- ఆలయ కూల్చివేతపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలి: భూమన కరుణాకరరెడ్డి



తిరుపతి: తిరుపతి సమీపంలోని అంజనేయపురం అభయాంజనేయస్వామి ఆలయాన్ని కూటమి ప్రభుత్వం కూల్చివేయడంపై వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. వేల ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర ఆలయాన్ని జాతీయ రహదారి విస్తరణ పేరుతో నేలమట్టం చేయడం అత్యంత దారుణమని అన్నారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఆలయ కూల్చివేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆలయాన్ని కాపాడేందుకు రోడ్డు మార్గాన్ని మార్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని భూమన ప్రశ్నించారు. కార్పొరేట్ ఆసుపత్రి కోసం రహదారి మళ్లించిన ప్రభుత్వం చారిత్రక ఆలయం విషయంలో మాత్రం ప్రత్యామ్నాయం పరిశీలించకపోవడం సరికాదన్నారు. ఆలయ చరిత్రను వక్రీకరిస్తూ కేవలం 70 ఏళ్ల నాటి గుడిగా పేర్కొనడం భక్తుల విశ్వాసాలను అవమానించడమేనని పేర్కొన్నారు.

మూలవిరాట్‌ను వైదిక సంప్రదాయాల ప్రకారం తరలించామని అధికారులు, దేవాదాయశాఖ మంత్రి చేస్తున్న ప్రకటనలపై కూడా భూమన అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను విడుదల చేసిన వీడియోలు, ఫొటోల్లో ఆలయ కూల్చివేత, విగ్రహాల తరలింపు తీరుపై ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఆలయాలను కూల్చే విధానం ఇదేనా అని ప్రశ్నించారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వేలాది ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ చేపట్టామని గుర్తుచేసిన భూమన.. ప్రస్తుత ప్రభుత్వం ఉన్న ఆలయాలనే కూల్చివేస్తోందని విమర్శించారు. ఆలయ కూల్చివేతపై హిందూ ధర్మాన్ని విశ్వసించే సంస్థలు, నేతలు స్పందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రిగ్గింగ్ చేసినా ఓడిన చరిత్ర కూటమి ప్రభుత్వానిది

- దాన్ని కప్పి పుచ్చుకునేందుకే అనంతపై దిగజారుడు మాటలు
- అనంతపురం నగర మేయర్ రమేష్ గౌడ్ ఫైర్



అనంతపురం: రిగ్గింగ్, బూత్ క్యాప్చరింగ్, దాడులు జరిగినా కూటమి ఓడిపోయిందని, ఆ ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నేతలు దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని అనంతపురం నగర మేయర్, వైయస్ఆర్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మండిపడ్డారు. అనంతపురంలోని వైయస్ఆర్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సమయంలో దొంగ ఓట్లు, బూత్ క్యాప్చరింగ్, దాడులకు పాల్పడింది కూటమి నేతలేనని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. పారదర్శకంగా పోలింగ్ జరిగి ఉంటే వైయస్ఆర్సీపీకి 35 వేలకుపైగా మెజారిటీ వచ్చేదని అన్నారు. కౌంటింగ్ సమయంలోనూ తమ ఓట్లను అన్యాయంగా చెల్లనివిగా చేశారని, దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. సీనియర్ నేత అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కోర్టును ఆశ్రయిస్తే కూటమి నేతల దౌర్జన్యాలు, సీసీ ఫుటేజీలు, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు బయటపడతాయని స్పష్టం చేశారు. అనంతపురం అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పార్టీ మారాలని సూచించడం సరికాదని రమేష్ గౌడ్ అన్నారు. బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించిన విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుళ్లు, రైల్వే జంక్షన్, హార్టికల్చర్ హబ్ వంటి హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన మేయర్‌గా కార్పొరేటర్లందరినీ కలుపుకొని అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.



అభ్యర్థుల కోసం తెల్లవారుజాము వరకు చెవిరెడ్డి నిరీక్షణ

- నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్ల విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు అండగా మాజీ ఎమ్మెల్యే

తిరుపతి జిల్లా: చంద్రగిరి నియోజకవర్గంలో నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్లు చేసుకున్న అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారు. అప్పీళ్ల విచారణ పూర్తయ్యే వరకు రాత్రంతా అక్కడే ఉండి అభ్యర్థుల సమస్యలను తెలుసుకున్నారు. వర్షం కురుస్తున్నా, అర్ధరాత్రి దాటినా ఆయన అక్కడి నుంచి కదలకుండా అభ్యర్థులతో పాటు ఉన్నారు. ఒక్కో అభ్యర్థిని పేరు పేరునా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పీళ్ల విచారణ ఏ దశలో ఉందనే వివరాలను ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. తెల్లవారుజాము 5.10 గంటల వరకు అప్పీళ్ల విచారణ పూర్తయ్యేంత వరకు అక్కడే నిరీక్షించారు. అభ్యర్థుల కష్టాన్ని తన బాధ్యతగా తీసుకుని, వారి కోసం రాత్రంతా వేచి ఉండటం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకత్వానికి నిదర్శనంగా నిలిచిందని వైయస్ఆర్సీపీ శ్రేణులు పేర్కొన్నాయి.

"ఎన్‌కౌంటర్ చేస్తా.. కేసులు పెడతా"



- గిద్దలూరులో సీఐ బెదిరింపుల పర్వం
- తహశీల్దార్‌ను ఆశ్రయించిన వైయస్ఆర్సీపీ నాయకుడు

ప్రకాశం జిల్లా: గిద్దలూరు మండలం దొడ్డంపల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్సీపీ నాయకుడు కృష్ణారెడ్డి స్థానిక సీఐ కె.సురేష్ తనను బెదిరిస్తున్నారని తహశీల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన ఘటన కలకలం రేపింది. ఎన్నికల సమయంలో తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి "ఎన్‌కౌంటర్ చేస్తా.. కేసులు పెడతా.. మీ అభ్యర్థితో రాజీనామా చేయించు" అంటూ బెదిరిస్తున్నారని కృష్ణారెడ్డి ఆరోపించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, కేవలం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న కారణంగానే వేధింపులకు గురవుతున్నానని తహశీల్దార్ ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుడిని బెదిరించడం సరికాదని వైయస్ఆర్సీపీ నేతలు పేర్కొన్నారు. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, కృష్ణారెడ్డికి రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికల సంఘం కూడా ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి కూలీల రూ.493 కోట్ల బకాయిలు చెల్లించాలి

- కరువు మండలాలకు అదనపు నిధులు ఇవ్వాలి : వెన్నపూస రవీంద్రరెడ్డి



తాడేపల్లి: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న రూ.493 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని వైయస్ఆర్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి డిమాండ్ చేశారు. వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లో రైతులు, రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు.

ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రూ.132 కోట్లు, జూలై నుంచి కొత్త చట్టం కింద పనిచేసిన కూలీలకు రూ.361 కోట్లు కలిపి మొత్తం రూ.493 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని 413 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో అదనపు కేంద్ర నిధులు తీసుకురావాలని, గ్రామాల్లో తాగునీరు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

ఆర్థిక సంఘం నిధులపై సమాధానం చెప్పాలి

15వ ఆర్థిక సంఘం కింద విడుదలైన నిధులను గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించలేదని వెన్నపూస రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ.12 వేల కోట్ల నిధుల నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలను హడావుడిగా నిర్వహిస్తున్నారనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. గ్రామీణ మౌలిక వసతులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు.

హామీల అమల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



తాడేపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో అధికారులను అడ్డం పెట్టుకుని అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైయస్ఆర్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. తాడేపల్లిలోని వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా తో ఆమె మాట్లాడారు. మహిళా అభ్యర్థుల చీరలు లాగుతూ, నామినేషన్ పత్రాలు లాక్కుంటూ అడ్డుకోవడం దారుణమని వరుదు కళ్యాణి పేర్కొన్నారు. తాలిబొట్టు వివరాలు రాయలేదన్న సాకుతో నామినేషన్లు తిరస్కరించడం నీచమైన చర్యగా అభివర్ణించారు. నామినేషన్ల నుంచి స్క్రూటినీ, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లాలో అభ్యర్థులకు రక్షణ కల్పించాలని హైకోర్టు ఆదేశించినా పోలీసులు అభ్యర్థులను స్టేషన్లకు తీసుకెళ్లి నామినేషన్లు వేయొద్దని, వేసిన వారు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని, తప్పుడు చర్యలకు చట్టబద్ధంగా రిటర్న్ గిఫ్ట్ తప్పదని హెచ్చరించారు. నామినేషన్ల నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు వైయస్ఆర్సీపీ మద్దతు అభ్యర్థులకు పూర్తి రక్షణ కల్పించాలని, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని వరుదు కళ్యాణి స్పష్టం చేశారు.

YSRCP Fact Check

పాత పంచాయతీ భవనం కూలిపోతే
వైఎస్సార్‌సీపీపై పచ్చ మాఫియా బురద

Fake

ఏలూరు జిల్లాలో కూలిపోయిన సచివాలయం.. వైఎస్ జగన్ హయాంలో నాసిరకం భవనం నిర్మించారని ప్రచారం.



Fact

1. ఇటీవల కాలంలో తుపాన్ల ప్రభావంతో ఏలూరు జిల్లాలో భారీ వర్షా లు కురిశాయి. పోలవరం మండలం పట్టిసీమలో భారీ వరద వచ్చింది.

2. ఈ తాకిడికి కొవ్వాడ కాలువకు వరద ఉధృతి పెరిగి కోతకు గురైంది. పట్టిసీమ ఫెర్రీ రేవు సమీపంలోని గోదావరి గట్టుపైన 30 ఏళ్ల కిందట చంద్రబాబు హయాంలో కట్టిన పంచాయతీ భవనం కొట్టుకుపోయింది.

3. ఇది వైఎస్సార్‌సీపీ హయాంలో కట్టిన బిల్డింగ్ కాదు. చంద్రబాబు హయాంలో కట్టినదే. కానీ పచ్చమీడియా, టీడీపీ సోషల్ మీడియా సైకోలు అది వైఎస్ జగన్ హయాంలో కట్టినది అంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.

4. అధికారులు అప్రమత్తమై ఆ వరద నీటిని దిగువనున్న గోదావరికి విడుదల చేశారు. వరద ప్రవాహ వేగానికి గోదావరి గట్టు కోతకు గురై, దానిపై ఉన్న పాత సచివాలయ భవనం ఒరిగిపోయి కూలిపోయింది.

5. వర్షా లు కురిసే సమయానికే ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. సచివాలయ సిబ్బంది నూతన సచివాలయ భవనంలో ఉండి ప్రజలకు సేవలను అందిస్తున్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

6. జగన్ హయాంలో ప్రారంభించిన కొత్త సచివాలయం పాత భవనానికి సుమారు అర కిలోమీటరు దూరంలో ఉంది. గట్టు కోతతో ప్రమాదం పెరగడంతో ఏడాది క్రితమే అధికారులు పాత భవనాన్ని ఖాళీ చేయించారు.

7. వాస్తవాలు తెలుసుకోకుండా పచ్చమంద నీచ ప్రచారానికి ఒడిగట్టడం అత్యంత హేయం.



28.08.2023న వైయస్సార్ సీపీ హయాంలో ప్రారంభించిన సచివాలయం శిలాఫలకం



వైయస్సార్ సీపీ హయాంలో నిర్మించిన సచివాలయం నూతన భవనం